మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న సమగ్రశిక్షా ఉద్యోగులు

మోకాళ్లపై నిలబడి నిరసన

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 13: సమస్యలు పరిష్కరించి.. తమను రెగ్యులర్ చేయాలన్న డిమాండ్‌తో సమగ్ర శిక్షాఉద్యోగులు చేపట్టిన సమ్మె నాలుగో రోజుకు చేరుకున్నది. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. కాగా వీరికి ఎస్‌జీటీ ఉపాధ్యాయ సంఘం నాయకులు శంకర్, చైతన్యకుమార్, బాజీరావు, వినయ్, ఎస్టీయూ కార్యవర్గ సభ్యులు గోవర్ధన్, తిరుపతి, రాజేంద్రప్రసాద్, దినేష్ అభిలాష్, టీయుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శాంతికుమార్ మద్దతు తెలిపారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సంఘం నాయకులు శృతిక, తుకారం, నగేశ్, సంతోష్, సందీప్, నలంద, అరుణ, సుమలత, మోహన్, వెంకటరమణ, సత్యనారాయణ, పవన్, తదితరులు ఉన్నారు.

17న దీపాలంకరణ పోటీలు

శ్రీరాంపూర్, డిసెంబర్ 13: సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా కార్మిక కుటుంబాల మహిళలకు ఈ నెల 17న శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియం ఎదుట సేవా భవన్‌లో దీపాలంకరణ పోటీలు నిర్వహించనున్నట్లు డీవైజీఎం అరవిందరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. విజేతలకు ఈ నెల 23న శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో జరిగే సింగరేణి డే వేడుకల్లో బహుమతులు అందించనున్నట్లు చెప్పారు.

స్టాళ్ల ఏర్పాటుకు ఆహ్వానం

శ్రీరాంపూర్, డిసెంబర్ 13: శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియంలో ఈ నెల 23న నిర్వహించే సింగరేణి డే వేడుకల్లో భాగంగా వివిధ స్టాళ్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలని డీవైజీఎం అరవిందరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 18లోగా డీవైజీఎం కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కాంట్రాక్టు కార్మికులపై

వివక్షను వ్యతిరేకిస్తున్నాం

సమావేశంలో మాట్లాడుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

శ్రీరాంపూర్, డిసెంబర్ 13: సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై నిరక్ష్యం వహించడంతోపాటు వివక్ష చూపుతోందని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం శ్రీరాంపూర్‌లో సింగరేణి కన్వెనయన్స్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికుల హక్కులు అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. యాజమాన్యం నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తు ఈనెల 23న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ఆందోళన చేపడుతామన్నారు. ఈ నెల 23న జరిగే సింగరేణి డే వేడుకల్లో నల్లజెండాలు, బ్యాడ్జీలతో ఆందోళనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఫిట్ కమిటీ అధ్యక్షుడు కే రాజేశం, కోశాధికారి కలవేణ సతీశ్, తోకల రాజుకుమార్, సురేశ్, కుమార్, వినయ్, మల్లేశ్, వెంకటేష్, శశిధర్, నవీన్ ఉన్నారు.

ఊయలే ఉరితాడై..

- ఉయ్యాలా ఊగుతుండగా, ప్రమాదవశాత్తు మెడకు చుట్టుకుని వివాహిత మృతి

బెల్లంపల్లి, డిసెంబర్ 13: తనకూతురిని ఊయల ఊపుతూ ఆడిపిద్దామని ఆ తల్లి భావించింది. కూతురికి ఊయల ఎలా ఊగాలో నేర్పించే క్రమంలో ప్రమాదవశాత్తు ఆ ఉయ్యాలా మెడకు చుట్టుకుని మృతి చెందింది. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లంపల్లిలో పట్టణంలోని బూడిదగడ్డ బస్తీలో పోచంపల్లి విజయ్, నీరజ (42) ఉంటున్నారు. వీరికి కొడుకు ధనుష్, కూతుళ్లు నవ్యశ్రీ, సుచిత్ర(19 నెలలు) ఉన్నారు. విజయ్ కూలీ పనులు చేస్తుండగా, నీరజకు చిన్నపిల్లల మనసత్వం ఉన్నది. నీరజ తనఇంటి వరండాలో చీరతో ఊయల తయారుచేసి సుచిత్రను ఆడిస్తోంది. నీరజ తన కూతురును దించి.. ఊయల ఎలా ఊగాలే చెబుతుండగా, ప్రమాదవశాత్తు అది ఆమె మెడకు చుట్టుకున్నది. ఊపిరి ఆడకపోవడంతో అక్కడికక్కడే మృతిచెందింది. సుచిత్ర అన్న కంది శంకర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి

బహుమతులు అందిస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, డిసెంబర్ 13: ప్రతి ఉద్యోగి రక్షణ సూత్రాలు పాటిస్తూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ సూచించారు. బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో శుక్రవారం మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించగా, ఆయన మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, యంత్రాల పనితీరు గురించి ఉద్యోగులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక్కడ ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, ఖైర్‌గూడ పీవో మచ్చగిరి నరేందర్, ఏరియా ఇంజినీర్ భీంరావుజాడే, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఫైనాన్స్ మేనేజర్ రవి, ఏఐటీయూసీ అర్గనైజింగ్ కార్యదర్శి శేషశయనరావు, ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఉన్నారు.

రక్షణలో భాగస్వాములవ్వాలి

మందమర్రి, డిసెంబర్ 13: ఉద్యోగులందరూ రక్షణలో భాగస్వాములు కావాలని సింగరేణి రక్షణ కమిటీ కన్వీనర్, జీఎం(ఆర్ అండ్‌డీ) ఆర్ నారాయణరావు సూచించారు. సింగరేణి రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా రక్షణ కమిటీ కన్వీనర్ నారాయణరావు, ఏరియా జనరల్ మేనేజర్ జీ దేవేందర్, ఏరియా రక్షణాధికారి రవీందర్ శుక్రవారం మందమర్రి ఏరియాలోని కేకేఓసీని సందర్శించి రక్ష ణ చర్యలను పరిశీలించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ సూచించారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ ఆధ్వర్యంలో రూపొందించిన లఘునాటిక ఆకట్టుకున్నది. ఇక్కడ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ, సీఎంఓఏవో అధ్యక్షుడు రమేశ్, బెల్లంపల్లి రీజియన్ జీఎం సేఫ్టీ రఘుకుమార్, డీజీఎం(ఆర్‌అండ్‌డీ) సునీల్‌వర్మ, డీజీఎం(ఈ అండ్‌ఎం సెంట్రల్ స్టోర్స్ కార్పొరేట్) రామకృష్ణ, ఎస్ఎస్‌వో జీఎం ఆర్‌జీ1 లక్ష్మీరాజు, ఎన్వీరాన్‌మెంట్ కార్పొరేట్ అడిషనల్ మేనేజర్ భాస్కరరావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ ఆర్‌జీ 8 డిస్పెన్సరీ లోకనాథ్ రెడ్డి, మెకానికల్ ఫోర్‌మెన్ శ్రావణ్‌కుమార్, కేకేఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, మేనేజర్ రామరాజు, సంక్షేమాధికారి సందీప్ ఉన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

రెబ్బెన, డిసెంబర్ 13: ఇందిరానగర్ గ్రామ పంచాయతీలో కొలువైన శ్రీ కనకదుర్గదేవి స్వయంభూ మహాంకాళి దేవస్థానంలో శని వారం గోలేటి స్పోర్ట్స్ లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత కంటి, దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకుడు దేవర వినోద్‌స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8నుంచి సాయంత్రం 4గంటల వరకు వైద్యశిబిరం నిర్వస్తారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికి కృషి

నస్పూర్: దీక్షకు మద్దతు తెలుపుతున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి, నాయకులు

చెన్నూర్, డిసెంబర్ 13: తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వీఎన్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు శుక్రవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. గ్రంథాలయంలో ఇన్వర్టర్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఇక్కడ ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రపాని, జిల్లా గౌరవాధ్యక్షుడు దేవన్న, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఉపేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్‌రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఖాజాఖంరొద్దీన్, చెన్నూర్ గౌరవాధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రావణ్, ఇఫ్తేఖర్‌అలీ ఉన్నారు.

సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల దీక్షకు మద్దతు

నస్పూర్, డిసెంబర్ 13: సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న దీక్షకు అల్ఫోర్స్ సంస్థల చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమగ్ర ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఇక్కడ బీజేపీ నేత రఘునందన్, సీఎస్పీ అధ్యక్షుడు ఇన్నారెడ్డి, దుర్గం అశోక్, ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రపాణి, జిల్లా గౌరవాధ్యక్షుడు దేవన్న, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉపేందర్, రాజ్‌కుమార్, శ్రీనివాస్ ఉన్నారు.

15న డివిజన్ మహాసభలు

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 13: మంచిర్యాలలోని తాండ్రపాపారాయుడు ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 15న అఖిత భారత తపాలా ఉద్యోగుల సంఘం 38వ డివిజన్ మహాసభలు నిర్వహించనున్నట్లు పోస్టల్ ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు మహా సభలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సభలకు పోస్టల్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ ఏఐపీయూ గ్రూప్ సీ మంచిర్యాల అధ్యక్షుడు ఏ వెంకటస్వామి, నాయకులు స్వామి, రంగు రాజేశం, తిరుపతిరెడ్డి, రాందాస్, కిరణ్‌బాబు, రాజేంద్రప్రసాద్, సుదర్శన్, రమేశ్‌బాబు, చరణ్ ఉన్నారు.

పశువుల వాహనం పట్టివేత

వాంకిడి, డిసెంబర్13: పశువులను అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనాన్ని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లంజన్వీర ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేపట్టగా, అనుమతులు లేకుండా బొలెరో వాహనంలో (టీఎస్ 20టీ 6061) మహారాష్ట్ర వైపు నుంచి ఆసిఫాబాద్ వైపు విక్రయించేందుకు ఎనిమిది పశువులను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వ్యాపారి మొహమ్మద్ మోహిముద్దీన్‌అలీ, అదే సోనేరావ్, రియాజ్ ఖురేశిపై కేసు నమోదు చేసి, పశువులను కాగజ్‌నగర్ గోశాలకు తరలించినట్లు తెలిపారు.

మహిళలకు క్రీడా పోటీలు

మందమర్రి, డిసెంబర్13: సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు ఆటలపోటీలు, ఉత్తమగృహాల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నదని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్‌సుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 18న సీఈఆర్ క్లబ్‌లో త్రోబాల్, బాంబే బ్లాస్ట్, దీపాలంకరణ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీపాలంకరణలో పాల్గొనే మహిళలకు సింగరేణి యాజమాన్యం ఉచితంగా నూనె అందిస్తుందని చెప్పారు. అలాగే 20న ఉత్తమగృహాల ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తామని, విజేతలకు 23న సింగరేణి పాఠశాల మైదానంలో బహుమతులు అందిస్తామని వెల్లడించారు.

సబ్సిడీపై వరి విత్తనాల పంపిణీ

భీమారం, డిసెంబర్ 13: జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా ఎన్ఎఫ్ఎస్ఎం రైస్ కింద కునారం సన్నాలు, కేఎన్ఎం-1638 సర్టిఫైడ్ సన్నగింజ వరి విత్తనాలను 50శాతం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశామని ఏవో అత్తె సూధాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన రైతువేదికలో రైతులకు విత్తనాలు పంపిణీ చేసి, మాట్లాడారు. ఎకరాకు 25కిలోలు విత్తనాలు సరిపోతాయన్నారు. 15కిలోల బస్తా రూ.303 ఉంటుందని తెలిపారు. ఇక్కడ రైతులు కలగూర రాజమల్లు, కలగూర లింగయ్య, కలగూర రమేశ్ ఉన్నారు.

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 13: చెన్నూర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో సబ్సిడీపై వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ ఏడీఏ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆహార భద్రత మిషన్ పథకం కింద 50శాతం సబ్సిడీతో యాసంగి పంట కాలానికి కూనారం-1638 రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, 15కిలోల బ్యాగు రూ.303ఉంటుందని తెలిపారు.

ఇసుక తరలింపునకు ప్రత్యేక చర్యలు

నస్పూర్, డిసెంబరు 13: గృహ అవసరాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇసుక తరలింపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కుమార్‌దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి రెవెన్యూ, పంచాయతీ, భూగర్భ జలశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఇసుకరీచ్‌ల నుంచి మరింత ఉత్పత్తి చేసే విధంగా చూడాలన్నారు. హాజీపూర్ మండలం వేంపల్లి, జైపూర్ మండలంలోని వేలాల గ్రామాల ఇసుక రీచ్‌లకు పర్యావరణ అనుమతి తీసుకోవాలన్నారు. నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. ఇక్కడ ఆర్డీవో శ్రీనివాసరావు, డీపీవో వెంకటేశ్వర్ రావు, అధికారులు ఉన్నారు.

కొడుకుతో సహా తల్లి అదృశ్యం

వేమనపల్లి, డిసెంబరు 13: క్యాతనపల్లికి చెందిన పెరగాని అనూష తన ఏడాదిన్నర కొడుకు సుశాంత్‌తో కలిసి అదృశ్యమైనట్లు నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ తెలిపారు. అనూషకు కేతనపల్లికి చెందిన రాజ్‌కుమార్‌తో మూడేండ్ల క్రితం అనూషకు వివాహమైంది. రాజ్‌కుమార్ తాగుడుకు బానిసై భార్యతో గొడవపడేవాడు. గతనెల 28న ఇంటి నుంచి వెళి, తిరిగి రాలేదు. రాజ్‌కుమార్ శుక్రవారం ఠాణాలో ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నూతన బోర్‌వెల్‌కు భూమిపూజ

రెబ్బెన, డిసెంబర్ 13: తుంగెడలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నూతన బోర్‌వెల్‌కు భూమిపూజ చేసినట్లు మాజీ ఎంపీపీ జుమ్మిడి సౌందర్య తెలిపారు. నూతన బోర్‌వెల్‌తో విద్యార్థులకు నీటి సమస్య తీరుతుందన్నారు. ఇక్కడ హెచ్ఎం వినయ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

బెల్లంపల్లి, డిసెంబర్ 13: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సీఎం కప్ క్రీడాపోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేతతో కలిసి ప్రారంభించారు. ప్రతిరోజూ అరగంట సాధన చేసి, దేహదారుఢ్యంతోపాటు మానసిక ప్రశాంతతను పెంచుకోవాలన్నారు. ఇక్కడ వన్ టౌన్ సీఐ దేవయ్య, ఎంఈవో పోచయ్య, నాయకులు కారుకూరి రాంచందర్, తొంగల మల్లేశ్, ముడిమడుగుల మహేందర్, షేక్‌ఆస్మా, సీఈవో ప్రిన్సిపాల్ శ్రీధర్, తదితరులు ఉన్నారు.

అవార్డు రావడం ఆనందం

రెబ్బెన, డిసెంబర్ 13: హ్యూమన్‌రైట్స్ క్రూసడర్ అవార్డు-2024 రావడం చాలా ఆనందంగా ఉందని డాక్టర్ చెమన్‌సింగ్ పేర్కొన్నారు. ఆల్టర్నేటివ్ మెడిసిన్ విభాగంలో ఈ అవార్డు రావడం సంతోషకరమని, గతంలో జర్మనీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించిందని తెలిపారు. రెండు దఫాలు ఉత్తమ డాక్టర్ అవార్డులు వచ్చాయన్నారు. ఈ నెల 15న అవార్డు అందుకోనున్నట్లు చెప్పారు.

ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయాలి

కెరమెరి, డిసెంబర్ 13: ఆదివాసీ కొలాం తెగ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 16న ఉట్నూర్‌లో నిర్వహించే ఐటీడీఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొలాం సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సిడం ధర్ము పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సంఘం నాయకులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. వెంటనే కొలవార్ ధ్రువీకరణ పత్రాలను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని ఐటీడీఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడ తుడుం దెబ్బ మండలాధ్యక్షుడు కుడ్మెత సోము, కొలాం సంఘం నాయకులు సిడాం రాజు, సిడాం భీంరావ్, టేకం భీంరావ్, టేకం రాజు, మారుతి తదితరులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తం నాయక్

నస్పూర్, డిసెంబరు 13: జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిగా జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తంనాయక్ శుక్రవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

మెరుగైన సేవలదించాలి

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 13: రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర అబ్జర్వర్ డాక్టర్ సాగర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీని పరిశీలించారు. కుష్టు వ్యాధి సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో కుష్టు వ్యాధి శిబిరాలు ఏర్పాటు చేసి, వ్యాధి నివారణపై అవగాహన కల్పించాలన్నారు. ఇక్కడ డీపీఎంవో రాఘువయ్య, వైద్యులు సత్యనారాయణ, స్పందన, సీహెచ్‌వో వెంకటేశ్వర్, సబ్ యూనిట్ అధికారి జగదీశ్ ఉన్నారు.

భూములను తీసుకునే ప్రయత్నాలు మానుకోవాలి

కాసిపేట, డిసెంబర్ 13: ఆదివాసీ గిరిజన గ్రామాల్లో భూములను దేవాపూర్ సిమెంట్ కంపెనీ కోసం తీసుకునే ప్రయత్నాలను మానుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్త తిర్మలాపూర్ ఆదివాసీ గూడాన్ని సీపీఐ నాయకులు సందర్శించి, అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీల భూముల జోలికి వస్తే పోరాటం తప్పదన్నారు. ఇక్కడ నాయకులు పాయిరాల రాములు, టేకం శంకర్, ఆత్రం భీం బాయి, టేకాం భీం బాయి, ఆదివాసీలు ఉన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

హాజీపూర్, డిసెంబర్ 13: ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ డిక్లరేషన్‌తోపాటు బీసీ మంత్రిత్వశాఖను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మేనిఫెస్టోను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నదని ఆరోపించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఎంబసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, లేదంటే పెద్దఎత్తున చేపట్టే ఆందోళనలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇక్కడ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు అక్కల రమేశ్, భీమ్‌సేన్, వేణుగోపాల్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

కోటపల్లి, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని ప్రభు త్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిజ్ఞాస సంచార ప్రయోగశాల ద్వారా అవగాహన కల్పించారు. శాస్త్ర ప్రయోగాలు చేయడం, ప్రయోగాల నిర్వహణపై నిర్వాహకులు లక్ష్మణ్, సురేందర్ వివరించారు. గణిత శాస్త్రం గురించి సైన్స్ కోఆర్డినేటర్ లక్ష్మణ్ అవగాహన కల్పించారు.

కోతుల నిర్మూలకు విరాళాలు

భీమారం, డిసెంబర్ 13 కోతుల నిర్మూలనకు గ్రామస్తులు స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తున్నారు. శుక్రవారం స్థానిక పద్మశాల కాలనీవాసులు స్వచ్ఛందంగా రూ.60, 016 రాపెల్లి రాజన్నయాదవ్, రామల్ల రాజ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్‌కుమార్ నాయక్‌కు అందించారు. ఇక్కడ కులపెద్దలు గుడిమల్ల వెంకటమేస్త్రి, బండి శ్రీరాములు, అర్కల రమేశ్, రామల్ల పోచం, గుడిమల్ల నరహరి, సత్యం, రాజమణి, కొక్కుల నరేశ్, గణేశ్, అద్దె లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

భీమారం, డిసెంబర్ 13: పోతన్‌పల్లి శివారులో ఇసుక ట్రాక్టర్‌ను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. ఇసుక లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను యువకులు ఆపి, పోలీసులకు సమాచారం అందించారు. అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాక్టర్‌ను చెన్నూర్ రేంజ్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఎస్‌వో విజయలక్ష్మి తెలిపారు.

'కస్తూర్బా'ను సందర్శించిన డీఈవో

దండేపల్లి, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని డీఈవో యాదయ్య శుక్రవారం సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. భోజనం ఎలా ఉంది? బోధన సక్రమంగా జరుగుతుందా? అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.

మెరుగైన వైద్య సేవలదించాలి

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 13: రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర అబ్జర్వర్ డాక్టర్ సాగర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీని పరిశీలించారు. గ్రామాల్లో కుష్టు వ్యాధి శిబిరాలు ఏర్పాటు చేసి, వ్యాధి నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇక్కడ డీపీఎంవో రాఘువయ్య, వైద్యులు సత్యనారాయణ, స్పందన, సీహెచ్‌వో వెంకటేశ్వర్, సబ్ యూనిట్ అధికారి జగదీశ్ ఉన్నారు.

రక్షణ సూత్రాలు పాటించాలి

శ్రీరాంపూర్, డిసెంబర్ 13: ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ రక్షణ సూత్రాలు పాటించాలని శ్రీరాంపూర్ ఏరియా రక్షణ కమిటీ కన్వీనర్, జీఎం (ఐఆండ్‌పీఎం) బత్తుల శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఎస్ఆర్పీ 1గనిపై రక్షణ వారోత్సవాలు నిర్వహించారు.ఇక్కడ ఏఐటీయూసీ కార్యదర్శి బాజీసైదా, ఏజెంట్ చిప్ప వెంకటేశ్వర్లు, మేనేజర్ విజయ్‌కుమార్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్‌రావు, డీవైజీఎం ఉమాకాంత్, డీవైఎస్ఈ జనార్దన్‌రెడ్డి, అదనపు మేనేజర్ శ్రీధర్, మురళీధర్‌రావు, చర్చల ప్రతినిధి మోతుకూరి కొమురయ్య ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

బెల్లంపల్లి, డిసెంబర్ 13: మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం పట్టుకున్నట్లు టూటౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు. సుభాష్‌నగర్‌లో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా, అదే బస్తీకి చెందిన ఎండీ జమీల్ ఓమ్ని వాహనంలో 49 క్వింటాళ్ల బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. జమీల్‌పై కేసు నమోదు చేశామన్నారు.

సింగరేణి సామగ్రి, కాపర్ పట్టివేత

తాండూర్, డిసెంబర్ 13: తాండూర్‌లో సింగరేణికి సంబంధించిన కాపర్‌ను తరలిస్తున్న దొంగలను సింగరేణి ఎస్అండ్‌పీసీ సిబ్బంది శుక్రవారం పట్టుకున్నారు. వారిని మాదారం పోలీస్ స్టేషన్‌లో బైండోవర్ చేశారు. అనంతరం తాండూర్ ఐబీలో ఒక స్క్రాప్ దుకాణంలో కూడా తనిఖీ నిర్వహించగా, సింగరేణికి సంబంధించిన మూడు కిటికీలు, డోజర్‌కు సంబంధించిన మెటీరియల్‌ని రికవరీ చేశామన్నారు. అలాగే మాదారం టౌన్‌షిప్‌లో అక్రమంగా ఉంటున్న క్వార్టర్లకి నోటీసులు అంటించామన్నారు. తనిఖీల్లో జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజమౌళి, శంకర్, జమేదార్ దశరథం పటేల్, తపస్ మండల్, గొర్ల శ్రీనివాస్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

పిట్ కమిటీ ఎంపిక

మందమర్రి, డిసెంబర్ 13: సింగర